చిన్నకథ

కాకినాడలో 10 వ తేదీని అఖిలాంధ్ర చతుర్థ ఫలపుష్ప ప్రదర్శనానికి మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఇండియా డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. జె. థామస్‌ను ఎడమప్రక్క చివరన చూడవచ్చు

ఫలపుష్ప ప్రదర్శనలో వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఐ. జె. నాయుడుగారి అధ్యక్షతను జరిగిన సభలో జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి ఇందిర కృష్ణస్వామిగారు బహుమతులు పంచిపెడుతున్న దృశ్యం

"సుప్రభాతం!"

శర్మా, నిద్ర మేలుకో! తూరుపు తెల్లవారుతోంది. బడికి పోవద్దూ! ఇవ్వాళనించీ ఉదయం పూటే బడికి పోవాలని తెలియదూ! నిద్ర లేవాక నీవు నిర్వర్తించుకోవలసిన కార్యక్రమం చాలా వుంది. ఒకరిపై ఆధారపడితే నీ బతుకుఎన్నాళ్లకు తెల్లవారును? నీకునీవు స్వతంత్రుడివి. ఇన్నాళ్లూ అలాగే గడుపుకొచ్చావు. ఈనాడూ తొందరగా కానీయి! ఇంటిదగ్గర జాగుచేసి యేవో సాకులు చెప్పే అధికార్లనేత మాటలు ఎడేకంటే యింకొక్క గంట ముందుగా మేల్కోవడం ఉత్తమం కూడా.

—అయినా బి. ఏ. బి. ఇడి., చదివిన నీకు బోధచేయు నవసరంలేదనుకో! ముందు గత్తకోసం చెబుతున్నా. అలవాటు చేయడం నేను లేవుతున్నా—అన్నట్టు ఈచుధ్య నీ గడి గారం అలారం కొట్టడం మానివేసింది కదూ? రలో మాట—ప్రాణం విసిగి నీవే ఆ పని చేశా నేను అనడంలో తప్పేమున్నది? అవునులె ఇంట్లో పోరు విని విని తల వాచిపోయి రాత్రి మూడు గంటలకో పేపర్లు దిద్దుకొని పడు నీకు గడియారం కొట్టే అలారం గంటలు కగల వోర్పు యెలా వుంటుందిలే. అరువు తెచ్చు న్న రేడియో వాగినుదామంటే దానికి బ్యాటరీ యుపోయింది కదూ! అందుకనే నీకు కాలజ్ఞానం లియడని ముందుగా వచ్చి నిద్ర లేపుతున్నాను. పిచ్చి శర్మా! నిద్ర మెలకువ రాలా? ఇంకా కలలు కరిగిపోలేదా? నీకు కలలు కనే పాట యని నిద్రమత్తు ఎక్కడిది? ఆత్మవంచన డా! నీ భావాలు నీలోనే జీర్ణించుకుని ప్రపంచపు రు తెలిసినా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే టి ధైర్యంలేక, ఒకవేళ ఉన్నా దానిని కనబడనీక క్కడాది తిరుగుతుండే నీకేనా కలలు వస్తయ్? శర్మా! నీ సంగతి నీవే ఆలోచించుకో! మరొక రి చెబుతున్నా. పరాయివారు నిన్నెవరూ గట్టి క్కించలేరు. నీ మొహం నీవు కడుక్కున్నట్టు న్నీ స్వయంగా చేసుకున్నవాడే చేళకు బడికి పోగ వు. అయినా, యివ్వాళనించీ ఉషఃకాలంలో లేచి నడికి బోయి స్నానంచేసి రావానుకున్నారు దూ! నీకోసం అవధానిగారు అక్కడ వేచి వుంటారు. ఆయనకీ నీకూ సాపత్య మేమిటిలే! ఆయన ఇంటా—బయటా పులి. నీకు ఇంట్లోనే పులి!

కండలు కరిగించి చాకిరీ చేసినా, మెదడు కరి గించి చదువులు సంపాదించినా నిన్ను అభినందించే వా రెవరు? మెరమెచ్చులకు తోలు ముందుకు వర్గపడే స్వభావం నీదికాదు కనక, ముక్కుకు సూటిగా మాత్రమే పోతూ నీకోసం తక్కినవారి అచూకీ తీయడానికి ఆరాటపడవు కనక, నీ శక్తి యుక్తులు, భక్తి ప్రపత్తులు, వినయ సౌశీల్యాలు నీలోనే పుటపాకం తేరివున్నయ్. ఒక్కసారి యీటిదరికి వెళ్లి అన్నీ జ్ఞాపకం తెచ్చుకో! ఇంట దగ్గర నీ కంత తీరుబడి యెక్కడిది?

ఆగుగో! అవధానిగారు వెళ్ళిపోతున్నారు. కర్రడి చెంబు చేత బట్టుకుని బయల్దేరారు. మొహం వుల్లాలు వారే తెచ్చారులే. నీకు పిచ్చపుతనాన్నుల్లు తొమ్మిదేడం—అంటాయిగా! చిగుళ్ళు పట్టకుండా నిదానంగా కానీయి! నీ పిచ్చి కాకపోతే నువు నూటయిరవై రూపాయలు సంపాదించినంత మాత్రాన బ్రష్‌తో పళ్లు తోముకోగలవూ? అది ఒక హోదా! యోగ్యత యోగ్యతలను అధారంగా నడుస్తూ వుంటుంది. నీ వ్యక్తిత్వం నీవు నిలబెట్టుకోవడమే ముఖ్యం గా—కచ్చికలో ఉప్పుపాడి కలుపుకుంటే పిటీ బ్రష్టిటికంటే నుంచి పని చేస్తుందికదూ! బాగ్గు పాడి అంటే సర్వోత్తమం.

—ఇంకా లేవనేలేదూ! చూస్తే నీది మొద్దు నిద్ర కాదు. దొంగనిద్రలా వుంది. పిచ్చివాడా! ఎంతోసేపని కాళ్ళు డొక్కలో పెట్టుకుని అవ డవాటు కుంచించుకుంటావ్, నీకు నువ్వే ద్రోహం చేసుకుంటావా? చేతులారా కొనితెచ్చు కున్న దానికి యిప్పుడు విచారించి లాభంలేదు. నీ సంతులు అన్నీ వినడానికి అందరూ కనిపెట్టు న్నారుచున్నారు. కాలాతిక్రమణం నీకూ మంచిది కాదు. తెల్లగా తెల్లవారక ముందే యేటిదరికి వెళ్ళుకొంటే వల్లని గాలి నీ మనసును కొంచెం సేపు పరుస్తుంది. అసలే నీది వేడి తత్త్వం. అందులో యీ సాపిట్లోకి అంతకంటే గాలి రాదు. నీ కిప్పుడు కావలసింది ఉష్ణంకాదు. సాధ్యమైన నిగ్రహ యెక్కువ మొత్తంలో చల్లదనం కూడా గట్టుకున్న నాడే నీ గుండెలూ చల్లబడుతయ్. ఆముద్య కాఫీ మానివేసి చద్ది అన్నం తినే కార్య క్రమం ప్రారంభించా అనుకొన్నావుగా!

—ఎర్రి తండ్రీ! అటు ఒత్తిగిలాపు, అంతే చాలు. ఎబ్బెబ్బే! ఇదేం మంచం, ఇదేనా అవతారం? సగం తెగిన కుర్చీ. మంపంతాళ్ళు కుంభకర్ణుడి మీసాలలా నేలమీద జీరాడుతున్నయ్. ఎర్ర ఏనుగు పైకి బారులుతీర్చి వున్నట్టున్నదే. చూడు! ఇన్నాళ్లూ నీ బుద్ధే అనుకున్నాను, శరీరం కూడా మొద్దుబారిం దన్నమాట. ఇంత చదివి, యింత సంపాదిస్తూ శయ్యా సౌఖ్యం లేనివాడిని నిన్ను చూశాను. ఈ మంచం, యీ గొంగళి చలి కాలంలో మాత్రమే ఉపయోగించ దగ్గవి. నీ జీవి తంలో ఋతు ధర్మాలు కూడా మార్చివేస్తున్నా వన్నమాట! అవున్లే, వసంతం వచ్చిందని నీకు వొరిగిందేమిటి? నీ జీవితం యిప్పుడూ గ్రీష్మ, గమంతాలలోనే వుంటుంది? ఉన్న ఆకులు రిపోవడమే గాని కొత్తవి చిగిర్చనిటి సౌభాగ్యం జీవన అతకు ఎప్పుడూ కలగలేదుగా! యువా న్థలో వున్నా శరీర పాటవం అగ్గి రెళ్ల గుంటలు నీ చిత్రజాలట్లు జేగిన పిచ్చి శర్మా! బడికి వేళ యింది మేలుకో!

2

శర్మ

నేను నిద్రలేచి యేటిదరికి చేరుకునేసరికే, అవధానిగారా, శాస్త్రీ సిద్ధంగా వున్నారు. తెల్లగా చల్లగా వున్న యినుకలో నాతోపాటు నేనూ కూర్చున్నాను. పరాకు ఒత్తిగిలించి మెల్లగా వచ్చే చల్లగాలికి ఒళ్లు సురచిపోతున్నాయి. అసలు ఏటిఒడ్డు ఇసుకలో పడదడంలేదు నాకు సరదా. కాళ్ళు తోటుగా దిగి యిస్తే పైకి ఎగ్గిస్తూ వుంటయ్ పాడి పాడిగా. ముంగురులు ఆడిపోతూ వెనక్కు. తిరిగి అడుగులు చూసుకోవడం నాకు అలవాటు. మిడుమిడు తొలుగు దిగడం, పాదాలు పైకి తేలుతూ వుండడం అదో ఎంత అప్పుడప్పుడూ అరికాళ్లల్లో వున్న గీతలు కూడా ఇసుకలో సుడులు పడుతూ వుంటయ్. ఇసుకలో కూర్చున్నప్పుడు అందులోనూ యినుకలో సమ యాలలో రెండు కాళ్ళూ జాపుకుని చేతులతో ఇసుక తొడల కిందికి తోసుకోవడం ఇంకొక సరదా. నే నిలా చేస్తూవుంటే అవధాన్లుగారు నవ్వాడు. 'పిల్లల్ని యెక్స్‌కర్షన్‌కి తీసుకువచ్చి యిదైనా నేర్పు' అన్నాడు. 'అవును అదీ ఒక నెన్నే!' అంటూ వత్తాసు పలికాడు శాస్త్రి—అతడు స్వతంత్రం మాటాడకపోతే యిలాటి అదను కనిపెట్టి తన మీదకు ఏమీ రాకుండా మాటలు వదలడంలో ఘనుడు. నేనూ ముఖ్యంగా సైన్సు బోధించే వాడిని కావడంవల్ల వారిత్రక పరిశోధకులైన నా రిద్దరికీ అలుసు, ఇలాటి ఘట్టాలలో మరీను.

అవధానిగారికి అనుష్ఠానం వుండడంవల్ల మా కంటే ముందుగానే లేవులో దిగారు. నాకూ కొన్నాళ్లపాటు వుండేది గానీ, సొగసు యీమధ్యనే మానుకొన్నాను. ఇంక శాస్త్రి యెటు పడితే అటు ఒడ్డిగిలిపోయే మనిషి. అత డీ గ్రామానికి వచ్చాక అలాటి స్వభావం మరీ పెంపొందించు కున్నాడు. నాకూ అతడి దగ్గిర వున్న చనువు అవ ధానిగారి దగ్గిర లేదు. ఆయన యెదటివాళ్లని పరాచికాలు పట్టించగలడు కాని తిరిగి అంటే కొంచెం మొహాన గంటు పెట్టుకునే మనిషి. శాస్త్రికి అలాటిది లేదు. ఎన్ని అన్నా ఎన్ని పూరు కుంటాడు. అదీగాక నాకు మళ్లేనే అతడూ కొత్తగా సర్వీసులోకి వచ్చినవాడు కావడంవల్ల, ఉద్యోగ ధర్మానికి సంబంధించిన కొన్ని ముఖ్య సూత్రాలను తెలుసుకోవడానికి గురుభావం ఉంచి అవధానిగారి దగ్గర చేరుతూ వుంటాడు. అందు కని కూడా నాకు శాస్త్రి అంటే చనువు.

అవధానిగారు తూర్పుగా తిరిగి అర్ఘ్యం వదులు తుంటే మే మిద్దరం నడుములకి కొళ్ళాయిలు బిగించాము. 'రండయ్యా రండి! తొలి రోజునే 'లేటు' మార్కు గీయించుకుంటాడా యేమిటి?' అన్నారు అవధానిగారు. శాస్త్రి నవ్వాడు. నేను ఆపనీ చేయలేదు. ఖుజాభాగంగానే ముందుకు నీళ్ల లోకి వెళ్లాను. గుండెల లోతుకి చేరుకోగానే ఆత నిక్కడ ప్రాణ్టీను పెట్టినట్టే తెలియదు. ఇది 'గంగేచ యమునే కృష్ణే' అని కుడివేలి బొటన వ్రేలితో నీటిపై సున్నా చుట్టుతూ వుండగా ప్రక్కనించివచ్చి అవధానిగారు అందుకని ఇలాఅన్నాడు: 'నీటిపై వ్రాతలు నీకు బాగా అలవా టుల్లే వున్నదని.' శాస్త్రి తిరిగి నవ్వాడు. అంతమా త్రాన నాకు చిన్నతనం లేకపోయినా మనసులో కొంచెం కలుక్కుమన్నది. 'నీటిపై వ్రాత, అనే మాట నింటే నా కసుల అర్థంకాదు. అది యెలా సాధ్యమా అని ఒకప్పుడు విచారించేవాడిని. కాని అర్థం తెలియక అదీ మానివేశాను. బజారునుంచి వచ్చేటప్పుడు తెస్తానన్నది తీసుకురానప్పుడు మా యింటావిడ ఇలాటి మాటలతోనే—అచ్చంగా యీ మాటతోనే— సన్నా మెప్పించుతూ వుంటుంది. అంటే తనకు తాను విఫల మనో రథుడు అయినప్పుడు కాకపోయినా ఎదటివాళ్లను అలా చేసినప్పుడు యీ మాట మన ఆంధ్ర భూమిలో యెక్కువగా వాడుతూ వుంటారు. అప్పట్లో నే నామెకు తాత్కాలికంగా సమాధానం చెప్పుకున్నా మనసులో కొంచెం వేధించుతూనే వుండేది. అదేమాట మా పెద్ద అబ్బాయి నోటి వెంట కూడా ఒకటిరెండుసార్లు రావడం విన్నాను. బహుశా ఆ తల్లినించే వాడికీపట్టు బడి వుంటుంది. పెద్దవాళ్ల మాటలు చిలకపలుకుల్లా అనడం కంటె వారికి స్వతంత్ర శక్తి యేమి వుంటుంది కనక!—అయితే యిప్పుడు అన్యాదేశంగా అవ ధానిగారి మాట అనడానికి సంబర్పబుద్ధి కూడా వున్నది.

3

అవధానిగారికి మహాబాగ ఇంప్రిమెంట్లు ఒక్క సారిగా వచ్చినయ్యని ఒక టీ పార్టీ యెర్పాటు చేశారు. మా వుద్యోగాలలో పాతాత్తుగా ఇలాటి సంపత్తి దానాలుమామూలే లేండి! అ టీ పార్టీకి సంబంధించినంతవరకూ మన్నూపుల్నీ ఆయనే తెప్పించి యిచ్చుకొనేటట్టు, పదార్థాలు మాత్రం ఏ బకరి యింట్లోనో తయారూ చేయించి ఇచ్చే టట్టు, వారం రోజులనాడు ఒరిగిన స్టాళ్ళ మీంచి గుర్రో ఒడంబడిక మదిరింది. ప్రస్తుతం వారి యింటివారు పురిటికింటూ పుట్టినింటికి చేరు కోవడంవల్ల యీ యేర్పాటుచేయించాల్సి వచ్చింది. అందులోనా వంతుగా పెసరట్లు కేటాయించారు. అవధానిగారికి పెసరట్లు అంటే పుప్పు పుక్కునవు మరే వంటకంపై నా లేదనవచ్చును. ఎప్పుడు టీ పార్టీ చేసినా—అదిసాయంత్రమైనా సరే—యీ అంశాన్ని మాత్రంమర్చిపోరు. ఆయనే స్వయంగా హెయ్యిదగ్గర కూర్చుంటేబాంతర్లు దొంతర్లుగా వేసియిచ్చేటు గూరు కూడా. అనాడు నేను యీ విషయం యింటికి వచ్చి ప్రస్తావించగానే మా యావిడ తీవ్ర వైముఖ్యం చూపింది. కాపోతే, వారం రోజుల నాటికేమను ప్రసన్నురాలని చేసుకో లేకపోతానా అన్నంత ధీమాతోనే యీ విషయం వారిలో ప్రస్తావించ కిమ్మనకుండా వూరుకు న్నాను—అయితే మా యావిడ చిత్తవాంచల్యం గల మనిషి. బస్సుటు ఎక్కడలేని అహంభావం ప్రదర్శించినా యింకొప్పుడు అంతులేని మనలు పొంకబోని నున్న తక్కిరి బిక్కిరి చేస్తూ వుంటుంది. అప్పుడప్పుడు మోతాదులు మించిన పలవులో తేలించిన ఘడియలు కూడా వున్నయ్. అదంతా చల్లారాక అనిపిస్తూ వుంటుంది నాకు 'ఈమెకు ఆగ్రహం వచ్చినా, అనుగ్రహం వచ్చినా పట్టడం కష్టమేనని, కాని, యేం చేయనూ' అనీ స్వభావమే అంత. మార్చిన మారదు. అందుకు ప్రయత్నమూ చెయ్యను.

ఈ గతుకులబండి యిలా నడుస్తూ వుండగా టీ పార్టీ రోజు అనే మజిలీ రానే వచ్చింది. ఆ క్రిందటిరోజు రాత్రికే పిల్లవాడిచేత రెండుసేర్లు ముడి పెసలూ, అల్లం, వచ్చిమెరపకాయలూ, కొత్తమెరి వగైరా పెసరట్ల సరంజామా అంతా పంపించివేశారు అవధాన్లుగారు. అప్పటికి మా సతీదేవి యింట్లో లేదు. ఎడపిల్లని చంకనేసుకుని షికారుకి పోయింది. నేను పరండాలో కూర్చుని పేపర్లు దిద్దుకుంటున్నాను. ఆ పిల్లవాడు నంచీ తెచ్చి నా ముందు పెట్టి అవధాన్లు రీయమన్నా రని చెప్పి వెళ్లిపోయాడు. నా ఖుర్ర గిర్రున తిరి గింది. మనస్సు ఉగ్గబట్టుకుని 'ఇంట్లో వున్నావా?' అని పిల్లాను. జవాబు లేదు. బహుశా డాక్టరుగారి యింటికి వెళ్లివుంటుందని కొంత సంతో షించాను. ఎందుకనంటే ఆ యింటి ఆవిడ—అంటే డాక్టరు భార్య కొంచెం చదువుకొన్నదీ, సంస్కారం కలదీను. చక్కగా తంబుర మీటినట్లు మాట్లాడుతుంది. ఎంత కోపంతో యింటికి వచ్చినా యిట్టే ప్రసన్నుణ్ణి చేసుకోంటుంది ఆ గొంతు. ఈ నారీ లోకానికి ముందుగా అదే అవ సరం అని నేను కలలు కంటూ వుంటాను. అది అలా వుండనీయండి!—

మా వధూమణి కూడా ఆమె పుట్టినింటి నూరినించే వచ్చింది కావడంవల్ల ఇద్దరూ చాలా సన్నిహితంగా మాట్లాడుకుని అంతర్యాలు పంచు కుంటూ వుంటారు. అదీకాక డాక్టరు నాకు ఇంటర్‌మీడియేట్‌లో సహాధ్యాయి. ఎంత లేదన్నా స్నేహితుల భార్యలు అయినప్పుడు పరస్పరం కొంత మన్నన, మర్యాద ఉంటూ వుంటయ్. సర సంగా మాట్లాడుకోవాలనే ఆలాటం కూడా వుంటుంది. ఇవన్నీ అనుశాసించుకుంటూ ఒసగూడి రావడంవల్ల నా సతీతిలకం వారి యింటికి తర చుగా వెళ్లుతూవుండడమే నాకు యిష్టం. కొత్తగా నే నీ వూరికి బదిలీ అయి వచ్చిన రోజులలో నాలు గైదు రోజులపాటు డాక్టరు ఇంట్లోనే వుండడం కూడా జరిగింది. అంతవరకూ ఆత నిక్కడ ప్రాణ్టీను పెట్టినట్టే తెలియదు. ఇది వొకందుకు మంచిదే అనుకున్నాను.

పరిసరాలను బట్టి మనసుల బుద్ధులు మారుతూ వుంటయ్యని నాకు గట్టి నమ్మకం. అందుకని నా అర్ధాంగిని డాక్టరుగారి యింటికి వెళ్లమని ప్రోత్సహిస్తూ వుంటాను. ఆమె అక్క ణ్ణింది వచ్చేటప్పుడు నవ్వు మొగంతో పిల్లను యెగరవేసి ముద్దుపెట్టుకుంటూ కేరింతలుగా వస్తుంది. ఆ దృశ్యం చూస్తే నాలో జితిలిచి పోయిన వేయి సంవత్సరాల భావాలు పైకి పెల్లు బికి వస్తూ వుంటయ్. ఒక్కసారి లేచి ఆమెతో పాటు నాలు గడుగులు సరసనే నడుస్తాను. ఈ క్షణంలో యీమె మనస్సు నింత తేలివరిచినందుకు ఆ సాధ్విని నెయ్యిపొర్లు మొక్కుకుంటాను. క్షణ కాలం గడిచేసరికే మాహూలు వూబిలో దిగబడి పోతూ వుంటాను.

ఆమె యింట్లో బదులుమలకు పరయేసరికి లనాడు కూడా డాక్టరుగారి యింటికే వెళ్లి వుంటుందని అనుకున్నాను. ఒక్క సారిగానంత పనయ్యింది. వెధవ పేపర్లు కింద నిసిరికొట్టాను. పెన్సిలు ముక్క పుటుక్కు మన్నది. నా మనసు చివుక్కు మన్నది.

అయినా ఉత్సాహం కోల్పోకుండా లేచి సంచీ యింట్లో పెట్టి నాలు గడుగులు నేనే ముందుగా యెదురు వెళ్లి ఆ సంతోషంలోనే యీ మాట చెపుదు నేమ వొప్పించుదామనే ఆలోచన రాగా నాలో నాకే పారవశ్యం కలిగింది.

వారం రోజులనాడు ఆంటరి ముంటరి అన్న మాట పొల్లు కాదని నిరూపించుకొనే సమయం యీనాటికి వచ్చిందని పొంగిపోయాను.

సంచి పాపిట్లో ఏమీలా వుంచి గుమ్మంలోనే నడుస్తూవుండగా సంకోచ్చ ఆలోచన నన్ను గబిబిజి చేసింది. 'ఈమె డాక్టరుగారి యింటికి వెళ్లి వుంటే నాతో చెప్పకుండా వెళ్లుతుందా? అని. ఈ ఆలోచన వెంటకు వచ్చిందో మరి, నాకు నడ నాడుతూ క్రుంగిపోయినంత పని అయింది. పెసర్లు తిరిగి చూశాను. దొడ్డి తలుపు తోసు గడియ వేయనుండా జాగ్రత్తగా చేరుకు వున్నది. నాకు గుండెల్లో దాయి పడింది.

4

మా యావిడ దొడ్డిదారిని వెడితే శయ్య గారి యింటికి మాత్రమే వెళ్లుతుందని నాకు తెలుసు. ఆమె ఆ యింటికి వెళ్లడం నాకు అంత క్షేమకరం కాదు; పైపెచ్చు ప్రాణ కంటకం కూడాను. దానికి అక్షరాలాలు పుష్కయ్, నాటిల్లో మరమ్చేసుకొంది యిది వొకటి—

ఆ నాటి ఆమె యింట్లో ప్రవేశిస్తుంటే మొహం ఘనుఘనులాడుతూ తుమ్మర్లో పొట్ట కూడిపుట్టుంటుంది. పిందరిగల రొట్టెలా తాటతో కాటువేసే టట్టుంటుంది. ఉచ్చాసు నిశ్వాసాల ఉచ్ఛ్వాసం రెండు గజాల మీద నిలుచ్చినవారికి కూడా సడగాట్టులా తాకుతుంది. చంకన పుప్పు యెడిపిన్ను కుట్టుకుని యేడుస్తూ వుంటుంది. పైటకొంగు స్థానం తొంగి వాలు ఇబ్బడింపు ప్రేమికి దిగ జారుతూ వుంటుంది. దొడ్డ పుల్ల మీదుగా ఉంగరాలుగా తిప్పుకొని వా నంగరేలను గలం పిచ్చి మా యావిణ్ణి బుజంమీద చేయివేసి ముం దుకు నెట్టుతోంది. నన్ను చూసి యిద్దరూ పెళపెలా నవ్వారు. ఆడువారు కూడా అలా నవ్వు తారని నా కప్పుడే తెలిసింది. నుప్పం గామగ తిప్పి నట్టు నాగుండెల్లో యేదో గుండ్రని రాయివంటిది గిరగిరా వేగంగా తిరగడంలో పాల సముద్రం మర్థించినట్లయింది. అక్కడ ముందుగాపుట్టిందే యిక్కడా ప్రత్యక్ష మయింది. నే నిప్పుడు కర కంకణ నన్నమాట—.

త్రిపురసుందరి యెత్తుగా నడినెత్తి వరకూ ఆమడపట్టిన బర్మా ముడిపైన అర్ధ చంద్రవంకగా అమర్చిన చేమంతి పూలదండను రెండు చేతులా సవరించుకుంటూంది. నడుం కొంచెం వెనక్కు వంగడంవల్ల ముందుకువచ్చిన వక్షస్థల్లి గాలికీ రెపరెప లాడుతున్న వాయుల చీర పైటను కూడా సవరించుకోక నిర్లక్ష్యంగా గాలికి వదిలింది—.

మా సుందరి వాలుజడ వేసుకొంటేనే కొంత కొంతకు చూసి సహించగలం. ఆ పువ్వు జానెడు బెత్తెడు వరకలూపిరిసుట్టూ చుట్టితే పిడక వంటగోడకు కొట్టినట్లు, బొద్దింకలు కిటికీ కమ్మీలకు పట్టినట్లు, పులుసు పిసికిన చింతపండు దొడ్డి కిటికీ వంచన ముద్దగా పెట్టి నట్లు ఉండి అప్పటికి అయిదు గంటలయ్యిన అన్నం తిన్నవారికి పెద్ద ప్రమాదం సంభవించ జేస్తూ వుంటుంది. ఆ దృశ్యం వగదారికి కూడా వద్దు. అందుకని ఆ విషయంలో అవిడ జాగ్రత్త పడుతూనే వుంటుంది. అసలు జీవితంలో పడు తున్న జాగ్రత్త కూడా అదే వొక్కటే నేమో....

త్రిపురసుందరిముం దీమె నిల్చుంటే తల్లి పిల్లల సామ్యంగా వుంది. కానీ ఆ న్యాయం యిప్పుడు తల్చుకోవడం మహాపాపం. ఏ తల్లి తన పిల్లని యిలాటి ప్రోద్బలంలో ముందుకు నెట్టదు కనక. లేదా నాలాటి ధైర్యోపహతులకే యిలాటి జంటలు దాపురించుతూ వుంటయ్! చూస్తూ వుండగానే వారి యిద్దరిలోనూ ఆ నవ్వు రేఖలు మాయమై ఆ రెండు మొహాలూ పూడిక తీయించేసిన మాతి పళ్లాలలా యేహో భావాలా ఒంట్రు మట్టితో కప్పబడి పోయినై. మా యావిడ అప్పుడు అచ్చంగా ఫణీంద్ర నంతతికి చెందిందే అనిపించింది నాకు. త్రిపురసుందరి రెండుగులు ముందుకువేసి యేదో చెవులో చెప్పడంతో ఒక్క బిగువున గేరు వదలిన లోల్సు రాయిన్ కారులా ముందు పురికింది మా యావిడ. త్రిపుర సుందరి కదలకుండా రెండు చేతులా వెనక్కు కట్టుకుని అక్కడే నిలబడి వుంది. చీర సింగా రంలో ఆమె నిర్లక్ష్యానికి చిహ్నంగా రవికె ముడికీ పోక ముడికీ మధ్య వున్న పలిత్రయం స్పష్టంగా కనబడుతూంది. అప్పుడు నేను నిల్చున్న చోటుకీ దొడ్డి గుమ్మానికీ యిరవై గజాల మేర వుంటుంది.

6

రావణాసురుని గుండెల్లో అమృత కలశం వున్నట్టు విభీషణుడు చెబితేనే శ్రీరామచంద్రు నికి తెలిసింది. మా యావిడ గుండెల్లో ధైర్యో బాయిలర్లో వున్నంత రాక్షసబొగ్గు వున్నట్టు నా అంతట నాకే తెలుసు. అయితే అది రాజు కుండా వుండడానికే నా జీవిత కాలమంతా ప్రయ త్నించుతున్నాను. ఆ పని జరిగితే యింక దానిపై ఎంతటి పర్వధారలు కుమ్మరించినా అది చల్లారక పోగా మరింత రగుల్కొంటూ వుంటుంది. ఈమధ్య ఎందుకో అది కొంత చల్లారినట్లే వుండి యీనాడు త్రిపురసుందరి వెలిగించిన మతాబాతో రగుల్కొంది. మా యావిడ చేసి ప్రతి అడుగులోనూ ఆ రగిలిన చిచ్చులు నా కగు పించ సాగినై.

తను ఇన్నాళ్లూ శ్రమించి కనిపెట్టిన అణ్వ స్త్రం ప్రపంచంపై ప్రేలి ఖనీమ్మటలు చేస్తుంటే దూరాన్నించి చూసి సఫలత చేజిక్కిం చుకొన్న సంతోషంతో ప్రళయాట్టహాసం చేస్తున్న సంకుచిత శాస్త్రవేత్తలాగా దొడ్డి గుమ్మం వారగా నిలబడి చూస్తోంది త్రిపుర సుందరి. ఆమె అక్కడ నిల్చుంటే యిక్కడ జరిగే బీభత్సమంతా కళ్లకు గట్టినట్టు కనబడు తూనే వుంటుంది. వచ్చగా పెరిగిన శొద్దలలో కారుచిచ్చు వ్యాపించినట్లు మా యావిడ నా ముందుకు వచ్చింది.

మనూనే చేతిలో వుండే పొట్టం నా ముందు విసిరికొట్టి 'ఇది విప్పిచూడు!' అన్నది. ఒక్కసారి నా నరాలన్నీ జివ్వుమన్నట్టయింది. ఈమె ప్రారం భించబోయే రగడలో ముందరి ఆయుధం ఏక వచన ప్రయోగం కాబోలు అనుకున్నాను. అప్పు డప్పుడూ ఏకవచనంలో పిలవడం అనేకు అల వాటు పడివుండడం నాకూ పరిపాటి అయిపో యింది. కాని అది ఎంతో తారస్థాయి అందుకున్న ఘట్టంలో వంతాలు నెగ్గించుకొనే పట్టుదలలు వచ్చినప్పుడే సంభాషణలో మాత్రమే యింత వరకూ ప్రయోగింపబడడం మామూలయింది. ఇప్పుడు ఊక్రమంలోనే యిలా పిల్చినందుకు జేజేర్రై పోయాను. తా నిచ్చిన మొదటి శస్త్ర యుధం లక్ష్యంలో ప్రయోగింపబడినందుకు ఒక అతిరథుడు ప్రదర్శించే ఉత్సాహోద్రేకాలను ముఖ భంగిమల్లో వెళ్లగక్కుతున్నది త్రిపుర సుందరి వెనకనించి. మరి నా కార్యక్రమ మేదో నిర్వర్తించుకోవడానికి అక్కడే వున్న బల్లపై కూర్చుని పొట్టం విప్పుదామని చేతబట్టుకొన్నాను. అది ట్విన్ దారంతో కట్టబడింది. నిదానంగా ముడి విప్పుతుండగా మా యావిడ రెండడుగులు వెనక్కు వేసి దొడ్డివేపుకి తల తిప్పి చూసింది. త్రిపురసుందరి బొటనవ్రేలు మడిచి నాలుగు వేళ్లూ పైకెత్తి మాపించుతూంది. 'అవును అ మా త్రమైనా లేకపోతే యెలా, అప్పట్టు అంగీ కార సూచకంగా మా యావిడ తల వంకించింది. నేను పొట్టం విప్పి ముందు పెట్టుకొని ఒక్కొ క్కటే పైకి తీస్తున్నాను. అందులో వున్నవి అయిదు కోయంబత్తూరు చీరలు! బాటిపైకి తగినంత ఖరీదులో వున్న జాకెటు గుడ్డలూను!! ఒక్కొక్కటే తీస్తూవుంటే పొములబుట్ట తెరచి నప్పుడు నల్ల త్రాచుల్లా కనబడుతున్నయ్. అన్నీ పరీక్షగా చూసి 'అయితే ఏమంటావ్?' అన్నట్టు ప్రశ్నార్థకంగా మా యావిడ మొహంలోకి చూశాను. ఇంతసేపూ అవిడ తన రెండు చేతులూ వడుముపై పెట్టుకొని అక్కడే నిలబడి వున్నది. 'ఇవి నాకు కావాలి' అన్నది ఆజ్ఞాపించే ధోరణిలో. 'నీకు కావలసిం దొకటే యేరి తీసుకో!' అన్నాను. 'ఒక్కటే కాదు, నాలుగు' అన్నది మా యావిడ అవ లాము గొంతులో నహజమైన మార్దవం తక్కువ. అందులోనూ యిలాటి ఉగ్రిక్త వని స్థితుల్లో మార్దవుతుపుప్పుడు ఆమె గొంతు ఎలాగో మారిపోతూ వుంటుంది. ఒక సీనారేకు దబ్బాపై మరమేకు పెట్టి గట్టిగా రాచినట్టు ఆమె గొంతు వినబడింది నాకు.

'ఒక్కసారే నాలుగు ఎలా కొనగలను?' అన్నాను నా అదాయాన్ని అంచనా వేసుకుంటూ. ఆ నెలకు నేను జమకట్టవలసిన డబ్బులన్నీ యిచ్చి రూపాయిలు ఎలిచా చెల్లన్న, ఆదిగాను నాలుగు రోజుల క్రితమే త్రిపురసుందరి తోపాటు మా యావిడ బజారుకు వెళ్లి ఉన్న బట్టంతా పాతిక రూపాయల పంట గిన్నెలు మొద లైన సామగ్రి కొనుక్కు వచ్చింది. ఇవన్నీ తీర్చనా నా ఉగ్రత మిగిలిన దాంతో నెల పొయిగునా చిల్లర పుల్లర ఖర్చులు సరిపెట్టుకోవాలి. ఆ మాత్రం చేతులో ఆడకపోతే తొలుగు అనుకుంటూ సై మాట ఉన్నారు. అయినా ఒక చీర కొనియిద్దామనే తలంపు నాకుకూడా కలిగింది. ఏదో ఒక దుమ యింలో ప్రసన్నంగా వున్నప్పుడు ఆ చీర కట్టు కుంటే చూడాలని నా అభిలాష. ఇదంతా ఆమెకు సబ్బజెప్పనూ లేను; చెప్పినా వినపాటి స్థితిలో ఆమెకు లేదు.

'వాడు నాకు నాలు గైనా కావాలి' అన్నది గద్దించే ధోరణిలో. అప్పుడు అర్థమయింది నాకు. ఇందాక త్రిపురసుందరి నాలుగు వేళ్లు చూపించ డానికి కారణం. ఆ నాలుగూ కలిసి జాకెటు గుడ్డ లతో సహా డెబ్బై రూపాయలదాకా దేకుతుంది. పై రాబడి కలవాడినైతే ఏదో జీతాన్ని లెక్క చేయకుండా 'సరే' అనగలిగే వాడిని. నాకు అదనపు ఆదాయం లేదని మా ఆ విడకూ తెలుసు. బతే మరి యీ కప్పకు కారణం? కొంత సమాజం, మరికొంత త్రిపురసుందరిదేవి ప్రభావం. అప్పు డామె కట్టుకున్న నీలిరంగు వాయిల్ చీర క్రిందటి నెలలోనే గదా కొనియిచ్చారు! ఆమెను ఆ మంకు పట్టునించి మరల్చాలనే సదుద్దేశ్యంతోనే "అది కాదే....(క్రిందటి నెలలోనే కదా...." అని యేదో చెప్పబోయాను. "ఏమిటి కాదు?" అని నామాటను విదిరించుకున్నది మా యావిడ. అదే దోరణిలో యిలా చెప్పుకుపోతోంది: "ఈ తంత్రం ఎప్పుడూ వుండేదే. నా దాకా వచ్చేసరికి నిలువుగుడ్డు వేస్తూ వుంటారు. తమరైతే తెల్ల గుడ్డలు కట్టుకుని పేటంచు ఉత్తరీయాలు వేసుకు తిరగొచ్చు.... ఏమ్మా నా సరే, నాకు నాలుగు చీరలైనా కొనా ల్సిందే. దావుడికీ అమాత్రం వుండొద్దూ? తోటివాళ్లు కొనియిస్తున్నారని సిగ్గయినాలేదు మొహానికి" అంటూ కుడిచేత్తో నాలుగ్గడ్డిమీద పాడిచింది.

ఈ పైమాటలకు సంజాయిషీ చెప్పుకోవల సిన అవసరం నాకు వున్నది. నే నామేకంటే ఎప్పుడూ వెలపాడుగు వస్త్రాలు కొనుక్కోనూ లేదు సరిగదా—నా కలాటి అరాటం కూడా లేదు. పటాటోపంగా వుంటుందని వున్న రెండుపొంట్లూ నా తమ్ముడికి యిచ్చేశాను. ఇక నామ

గ్రహస్థితి:

మేషంలో కేతువు, బుధుడు 25 వ తేదీ సాయంత్రంవరకు వృషభంలో, తరువాత మిథునంలో. మిథునంలో సూర్యుడు, శుక్రుడు 26 వ తేదీ ఉదయంవరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో, కర్కాటకంలో కుజుడు, కన్యలో గురువు, తులలో రాహువు, వృశ్చికంలో శని, చంద్రుడు మేష, వృషభ, మిథున, కర్కాటకాలలో.

* * * *

బంగారు ధర, 26, 27, 28 తేదీలలో తగ్గి ఉండి 29 న పెరిగే సూచన లున్నవి.

వేరుశనగ పప్పు, నూనె ధరలు 25, 26 తేదీలలో మందీగా ఉండవచ్చు.

మేషం: [అశ్విని, భరణి కృత్తిక 1 వ పా.]

ఈ వారం డబ్బు యిబ్బందులు ఎక్కువ అయ్యే సూచనలు కనబడుతున్నవి. గత వారం మీ యింట్లో లేని వ్యక్తులు కొందరు యీ వారం మీ యింటికి వస్తారు. ఉన్నవారిలో కొందరు వెళ్ళిపోవటం కూడా జరుగుతుంది ఈ రెండు రీతులలోను మీరు డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తుంది. గత వారంవరకు మొండిగా నిలిచిపోయివున్న లౌకిక వ్యవహారాలలో యీవారం సంచలనం వస్తుంది. ఈ సంబంధంలో ప్రజ్ఞావంతులయిన పెద్ద మనుష్యులు కొందరు సహాయం చేస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 27, 28 తేదీలలో ప్రయాణాలు, ఆనారోగ్యం.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం బాగా యోగదాయకంగా వుంటుంది. ఈ సమయంలో మీరు కొంత ఒర్పుతో మెలగవలసిన అవసరం వుంది. ఎన్నాళ్ళ నుంచో ప్రయత్నించి సుముఖతకు రాని పెద్ద ప్రయత్నాలు కొన్ని ఈ వారంలో అకస్మాత్తుగా కలిసి వచ్చే అవకాశా లున్నవి. ఈ పరిస్థితులలో మీరు విసుగుపడి, పెడమొగం పెట్టితే పశ్చాత్తాప పడవలసి రావచ్చు. లౌకిక వ్యవహారాలలో ఈ వారం బాగా జయప్రదంగా వుంటుంది. అధికారులు మొదలయిన వారు చాలా సహాయం చేస్తారు. పదిమందివల్ల ఆదరాభిమానాలు పొందగలుగుతారు. పిల్లల శుభ కార్యాల సంబంధంలో అశాంతి ఏర్పడుతుంది. వృత్తిలో లాభం పెరుగుతుంది. 23, 24 తేదీలలో ప్రయాణాలు, పుణ్య కార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం మీ యింటిలో శుభ సంతోష వాతావరణం వ్యాపిస్తుంది. మీ ప్రయత్నం లేకుండానే పెద్ద కార్యాలు అనుకూలంచి వస్తవి. పెద్ద మనుష్యులు కొందరు తగినంత సహాయం చేస్తారు. మీరు ఈ వారం కావలసినంత డబ్బు పుట్టించుకొని రాగలుగుతారు. ఆ తెచ్చినది ఎట్లా ఖర్చు అవుతున్నది లన్న విషయంమీద మీరు తగినంత జాగ్రత్త తీసుకొనకపోతే, డబ్బు యిబ్బందితోపాటు అన్ని యిబ్బందులు పడవలసి వస్తుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనండి. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం అనుకూలమైన మార్పుకు సూచనలు కనబడుతవి. స్థిరాస్తి వృద్ధి అవుతుంది. 27, 28 తేదీలలో వ్యవహార విజయం, ముష్టాన్నం, సజ్జన మైత్రి.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

లోకులు మోసగించటానికి ప్రయత్నిస్తారు. మంచి మాటలతో ఆశలు చూపి, తలకుమించిన పెద్ద పనులలోకి మిమ్ములను లాగి, మీరు యిబ్బందులు పడుతూవుంటే, తాము నిష్కపటంగా కూర్చుంటారు. వీలయితే, మీ మంచి తనాన్ని, మీ గుడ్డి విశ్వాసాన్ని ఆధారంగా తీసుకొని తాము లాభం పొందటానికి ప్రయత్నిస్తారు. శుభ కార్యాల నిమిత్తంలో ప్రయాణాలుచేస్తారు. స్థిరాస్తి కోసం విలువగల వస్త్రాలకోసం ఆభరణాల కోసం విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది. కోర్టు వ్యవహారాల కోసం ఈ వారం తాపత్రయపడకుండా వుండటం మంచిది. వ్యాపార, ఉద్యోగాలలో శ్రమ ఎక్కువ. 25, 26 తేదీలలో ఆనారోగ్యం, దుబారా ఖర్చులు.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

గ్రహబలం ఈ వారం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. లౌకిక వ్యవహార రంగంలో చాలా జయప్రదంగా వుంటుంది. మీరు అనుకొన్నదానికన్నా ఎక్కువగా లాభం పొందుతారు. దూర దేశాలనుంచి అప్పులవద్దనుంచి అనుకూల వార్తలు వింటారు. పది మందికి ఉపకారంజరిగే పనులను నిర్వహించుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండండి. కుటుంబంలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. సుఖం తక్కువ. స్థిరాస్తి, నిలకడగా ఆదాయం ఎచ్చే పనులు ఏర్పాటు చేసుకొనటానికి ఈ వారం వీలు కలుగుతుంది. వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు వస్తవి. 27, 28 తేదీలలో శుభవార్తలు; ప్రయాణాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీ సంఘంలో మీకు పెద్దరికం ఏర్పడుతుంది. అందరూ మీ మాటను గౌరవిస్తారు. ఈ సందర్భంలో మీకు చాటు మాటున అసూయా భావంతో అపకారం చేయడానికి కొందరు కపిపెట్టుకొని కూర్చున్నారు అన్న విషయాన్ని మనస్సులో వుంచుకొని, మెలకువతో మెలగటం అవసరం. డబ్బు విషయంలో గడచిన అయిదారు వారాలకన్నా, యీ వారం చాలా తృప్తికరంగా వుంటుంది. విలువగల వస్తువాహనాలు కొనగలుగుతారు. స్థిరాస్తిని పెంపు చేసుకొనటానికి కూడా ఈ వారం వీలు కలుగుతుంది. ఉద్యోగ,వృత్తులలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 23, 24 తేదీలలో కుటుంబంలో మొండి చిక్కులు, బంధువులతో విరోధాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం కొన్ని విధాల ప్రోత్సాహకరంగా వుంటుంది. దూర ప్రదేశాలకు పోవటం, దూర ప్రదేశాలనుంచి డబ్బు రావటం జరుగుతుంది. శుభ కార్యాలు, పుణ్య కార్యాలు నెరవేరుతవి. గౌరవ, మర్యాదలు విశేషంగా పొందగలుగుతారు. వృత్తి, వ్యాపార సందర్భాల అభివృద్ధి కనబడుతూ వుంటుంది. అయితే, కొందరు మంచి మాటలతో దగ్గరచేరి డబ్బుకు, గౌరవానికి చిక్కులు కలిగించటానికి ప్రయత్నిస్తారు కాబట్టి జాగ్రత్తగా వుండండి. ఇతరులకు అప్పులు యివ్వటంగాని, యితరులవద్ద అప్పులు చేయటం గాని చేయవద్దు. స్థిరాస్తిమీద ఎక్కువగా డబ్బు ఖర్చు అవుతుంది. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనండి. 27, 28 తేదీలలో అధికారులవల్ల అనుకూల వార్తలు; ప్రయాణాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

చాలా రోజులనుంచి ఒక దారికి రాకుండా వుంటున్న చిక్కు వ్యవహారాలు యిప్పుడు ఒక విధంగా పరిష్కారానికి వస్తవి. వృత్తి, ఉద్యోగాలలో యోగప్రదంగా వుంటుంది. అయితే, ప్రారంభంలో కొంత చికాకు ఏర్పడిన తరువాత స్థిమితం ఏర్పడుతుంది. చేతిలోకి చాలా డబ్బు వస్తుంది. కాని, ఖర్చులు మీరు నిర్లక్ష్యంచుకొన్నవారికిగా కరవు. వచ్చిన డబ్బంతా యత్రతత్రగా పోతుంది. ఈ వారం కుటుంబంలో ఆడవాళ్ళ ఆరోగ్యం సరిగా వుండదు. ఆరోగ్యం విషయంలో మీరున్నా జాగ్రత్తగా వుండవలసిందే. స్థిరాస్తి అభివృద్ధి చేసుకోటానికి అవకాశాలు వస్తవి. అయితే శ్రమ ఎక్కువ. 23, 27తేదీలలో సంబంధంలేని వివాదాలు; దండగ వాకిడి.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఆరోగ్యం విషయంలో ఈ వారం మీరు విశేషంగా శద్ధ చూపాలి. నరాల బలం తగ్గుతుంది. జఠరాగ్ని బలం కూడా తగ్గుతుంది. అందువల్ల ఆహార, పానీయాలను చాలా జాగ్రత్తగా తీసుకోవాలి. లేని పోని వ్యవహారాల చికాకులను తలలోకి ఎక్కించుకొని బాధపడవద్దు. అనేక సందర్భాలలో మీరు పెట్టుకొని వున్న భయ సందేహాలు ఈ వారం వదలిపోతవి. శుభ కార్యాల నిమిత్తంగా రెండు మూడు ప్రయాణాలు సాగుతవి. స్థిరాస్తి మూలకంగా ఏర్పడిన చికాకులు తగ్గుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో గత వారంకన్నా ఈ వారం తృప్తికరంగా వుంటుంది. 25, 26 తేదీలలో బంధు, మిత్ర సమావేశం; గౌరవం; అనారోగ్యం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.]

ఈ వారం సంతోషదాయకంగా వుంటుంది. మీరు ఎన్నో రోజులనుంచి కలుసుకొందాము అని అనుకొంటున్న ప్రాణ మిత్రులను కలుసుకొంటారు. శుభ కార్యాలు నెరవేరుతవి. ఈవారం రెండవ భాగంలో ముఖ్య వ్యవహార విషయంలో దూరపు ప్రయాణం చేస్తారు. వెళ్ళిన పనులు నెరవేరుతవి. స్థిరాస్తిని కొంటారు. విలువగల వస్తువాహనాలు, పాడి పశువులు కొంటారు. సంఘ నాయకత్వం వంటి గౌరవపదం లభిస్తుంది. వ్యాపార విషయంలో మీకు కొత్త మనుష్యులు సహాయం చేస్తారు. ఈ నిమిత్తంలో కావలసిన డబ్బు మొదలయిన పొంగులు అన్నీ సమకూరుతవి. ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది. ఆ మార్పు సుఖకరంగాను, లాభకరంగాను వుంటుంది. 27 28 తేదీలలో ఆనారోగ్యం; చోర భయం.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలా ఎక్కువ అనుకూలంగా వుంది. మీ ఆలోచనలు అన్నీ కార్యరూపం పొందుతవి. లౌకిక వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. అధికార పదవులలో వున్నవారు మీకు కావలసిన సహాయా అంతా చేస్తారు. మీ ఆలోచనా బలం వల్ల వ్యవహారపు చిక్కులు విడిపోతవి. పిల్లల శుభ సంతోష కార్యాలు నెరవేర్చ గలుగుతారు. జూదం వంటి సాహసపు పనులలో ప్రవేశించకుండావుంటే డబ్బు యిబ్బందులు కూడా రావు. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమ, ప్రతికూల వాతావరణం కనబడుతవి. 27, 28 తేదీలలో బంధు మిత్రుల రాకడ తాకిడి; వ్యవహార అనుకూలత.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం మీ సహవాసంలో వచ్చే కొత్త మనుష్యుల విషయంలో చాలా జాగ్రత్త వుండాలి. వారు పల్లని మాటలతో మిమ్ములను తప్పుదోవలలోకి లాగవచ్చు. అంతే కాదు. మీచేత దండగ ఖర్చులు పెట్టించవచ్చు. ఈ ఒక్క విషయంలో హుషారుగావుండి, మిగతా అన్నివిధాలా ఈ వారం యోగదాయకంగానే వుంటుంది. స్థిరాస్తిని వృద్ధి చేసుకొనటానికి వీలు ఏర్పడుతుంది. ఈ సందర్భంలో మొదట కొన్ని చిన్న వ్యవహారాలు ఏర్పడి, తరువాత ఆ చిక్కులు తీరిపోతవి. పిల్లల ఆరోగ్యం విషయంలో చికాకు ఏర్పడుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూలత కలుగుతుంది. 25, 26 తేదీలలో డబ్బు రాబడి; శుభ కార్యాలకై ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి. బాలాజీనగర్, మద్రాసు—14.



అజీర్తి పోగొట్టడానికి లక్షింపబడింది.

HEWLETT'S MIXTURE

ముంబాయి డాక్టర్లిచ్చు శిఫారసుచేయబడి గాస్ట్రిటిస్‌కు నమ్మదగి పేరొందిన ఔషధం

Sole Proprietors.
C. J. HEWLETT & SON
(INDIA) PRIVATE LTD.,
MADRAS-3

తారాబలం-చంద్రబలం

1957 జూన్ 23 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 29 వ తేదీ శనివారంవరకు

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష]

లోకులు మోసగించటానికి ప్రయత్నిస్తారు. మంచి మాటలలో ఆశలు చూపి, తలకుమించిన పెద్ద పనులలోకి మిమ్ములను లాగి, మీరు యిబ్బందులు పడుతూవుంటే, తాము నిష్కపటంగా కూర్చుంటారు. వీలయితే, మీ మంచి తనాన్ని, మీ గుడ్డి విశ్వాసాన్ని ఆధారంగా తీసుకొని తాము లాభం పొందటానికి ప్రయత్నిస్తారు. శుభ కార్యాల నిమిత్తంలో ప్రయాణాలుచేస్తారు. స్థిరాస్తి కోసం విలువగల వస్త్రాలకోసం ఆభరణాల కోసం విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది. కోర్టు వ్యవహారాల కోసం ఈ వారం తాపత్రయపడకుండా వుండటం మంచిది. వ్యాపార, ఉద్యోగాలలో శ్రమ ఎక్కువ. 25, 26 తేదీలలో ఆనారోగ్యం, దుబారా ఖర్చులు.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

గ్రహబలం ఈ వారం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. లౌకిక వ్యవహార రంగంలో చాలా జయప్రదంగా వుంటుంది. మీరు అనుకొన్నదానికన్నా ఎక్కువగా లాభం పొందుతారు. దూర దేశాలనుంచి అప్పులవద్దనుంచి అనుకూల వార్తలు వింటారు. పది మందికి ఉపకారంజరిగే పనులను నిర్వహించుతారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండండి. కుటుంబంలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. సుఖం తక్కువ. స్థిరాస్తి, నిలకడగా ఆదాయం ఎచ్చే పనులు ఏర్పాటు చేసుకొనటానికి ఈ వారం వీలు కలుగుతుంది. వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు వస్తవి. 27, 28 తేదీలలో శుభవార్తలు; ప్రయాణాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీ సంఘంలో మీకు పెద్దరికం ఏర్పడుతుంది. అందరూ మీ మాటను గౌరవిస్తారు. ఈ సందర్భంలో మీకు చాటు మాటున అసూయా భావంతో అపకారం చేయడానికి కొందరు కపిపెట్టుకొని కూర్చున్నారు అన్న విషయాన్ని మనస్సులో వుంచుకొని, మెలకువతో మెలగటం అవసరం. డబ్బు విషయంలో గడచిన అయిదారు వారాలకన్నా, యీ వారం చాలా తృప్తికరంగా వుంటుంది. విలువగల వస్తువాహనాలు కొనగలుగుతారు. స్థిరాస్తిని పెంపు చేసుకొనటానికి కూడా ఈ వారం వీలు కలుగుతుంది. ఉద్యోగ,వృత్తులలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 23, 24 తేదీలలో కుటుంబంలో మొండి చిక్కులు, బంధువులతో విరోధాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం కొన్ని విధాల ప్రోత్సాహకరంగా వుంటుంది. దూర ప్రదేశాలకు పోవటం, దూర ప్రదేశాలనుంచి డబ్బు రావటం జరుగుతుంది. శుభ కార్యాలు, పుణ్య కార్యాలు నెరవేరుతవి. గౌరవ, మర్యాదలు విశేషంగా పొందగలుగుతారు. వృత్తి, వ్యాపార సందర్భాల అభివృద్ధి కనబడుతూ వుంటుంది. అయితే, కొందరు మంచి మాటలతో దగ్గరచేరి డబ్బుకు, గౌరవానికి చిక్కులు కలిగించటానికి ప్రయత్నిస్తారు కాబట్టి జాగ్రత్తగా వుండండి. ఇతరులకు అప్పులు యివ్వటంగాని, యితరులవద్ద అప్పులు చేయటం గాని చేయవద్దు. స్థిరాస్తిమీద ఎక్కువగా డబ్బు ఖర్చు అవుతుంది. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనండి. 27, 28 తేదీలలో అధికారులవల్ల అనుకూల వార్తలు; ప్రయాణాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

చాలా రోజులనుంచి ఒక దారికి రాకుండా వుంటున్న చిక్కు వ్యవహారాలు యిప్పుడు ఒక విధంగా పరిష్కారానికి వస్తవి. వృత్తి, ఉద్యోగాలలో యోగప్రదంగా వుంటుంది. అయితే, ప్రారంభంలో కొంత చికాకు ఏర్పడిన తరువాత స్థిమితం ఏర్పడుతుంది. చేతిలోకి చాలా డబ్బు వస్తుంది. కాని, ఖర్చులు మీరు నిర్లక్ష్యంచుకొన్నవారికిగా కరవు. వచ్చిన డబ్బంతా యత్రతత్రగా పోతుంది. ఈ వారం కుటుంబంలో ఆడవాళ్ళ ఆరోగ్యం సరిగా వుండదు. ఆరోగ్యం విషయంలో మీరున్నా జాగ్రత్తగా వుండవలసిందే. స్థిరాస్తి అభివృద్ధి చేసుకోటానికి అవకాశాలు వస్తవి. అయితే శ్రమ ఎక్కువ. 23, 27తేదీలలో సంబంధంలేని వివాదాలు; దండగ వాకిడి.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఆరోగ్యం విషయంలో ఈ వారం మీరు విశేషంగా శద్ధ చూపాలి. నరాల బలం తగ్గుతుంది. జఠరాగ్ని బలం కూడా తగ్గుతుంది. అందువల్ల ఆహార, పానీయాలను చాలా జాగ్రత్తగా తీసుకోవాలి. లేని పోని వ్యవహారాల చికాకులను తలలోకి ఎక్కించుకొని బాధపడవద్దు. అనేక సందర్భాలలో మీరు పెట్టుకొని వున్న భయ సందేహాలు ఈ వారం వదలిపోతవి. శుభ కార్యాల నిమిత్తంగా రెండు మూడు ప్రయాణాలు సాగుతవి. స్థిరాస్తి మూలకంగా ఏర్పడిన చికాకులు తగ్గుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో గత వారంకన్నా ఈ వారం తృప్తికరంగా వుంటుంది. 25, 26 తేదీలలో బంధు, మిత్ర సమావేశం; గౌరవం; అనారోగ్యం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.]

ఈ వారం సంతోషదాయకంగా వుంటుంది. మీరు ఎన్నో రోజులనుంచి కలుసుకొందాము అని అనుకొంటున్న ప్రాణ మిత్రులను కలుసుకొంటారు. శుభ కార్యాలు నెరవేరుతవి. ఈవారం రెండవ భాగంలో ముఖ్య వ్యవహార విషయంలో దూరపు ప్రయాణం చేస్తారు. వెళ్ళిన పనులు నెరవేరుతవి. స్థిరాస్తిని కొంటారు. విలువగల వస్తువాహనాలు, పాడి పశువులు కొంటారు. సంఘ నాయకత్వం వంటి గౌరవపదం లభిస్తుంది. వ్యాపార విషయంలో మీకు కొత్త మనుష్యులు సహాయం చేస్తారు. ఈ నిమిత్తంలో కావలసిన డబ్బు మొదలయిన పొంగులు అన్నీ సమకూరుతవి. ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది. ఆ మార్పు సుఖకరంగాను, లాభకరంగాను వుంటుంది. 27 28 తేదీలలో ఆనారోగ్యం; చోర భయం.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలా ఎక్కువ అనుకూలంగా వుంది. మీ ఆలోచనలు అన్నీ కార్యరూపం పొందుతవి. లౌకిక వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. అధికార పదవులలో వున్నవారు మీకు కావలసిన సహాయా అంతా చేస్తారు. మీ ఆలోచనా బలం వల్ల వ్యవహారపు చిక్కులు విడిపోతవి. పిల్లల శుభ సంతోష కార్యాలు నెరవేర్చ గలుగుతారు. జూదం వంటి సాహసపు పనులలో ప్రవేశించకుండావుంటే డబ్బు యిబ్బందులు కూడా రావు. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమ, ప్రతికూల వాతావరణం కనబడుతవి. 27, 28 తేదీలలో బంధు మిత్రుల రాకడ తాకిడి; వ్యవహార అనుకూలత.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం మీ సహవాసంలో వచ్చే కొత్త మనుష్యుల విషయంలోచాలా జాగ్రత్త వుండాలి. వారు పల్లని మాటలతో మిమ్ములను తప్పుదోవలలోకి లాగవచ్చు. అంతే కాదు. మీచేత దండగ ఖర్చులు పెట్టించవచ్చు. ఈ ఒక్క విషయంలో హుషారుగావుండి, మిగతా అన్నివిధాలా ఈ వారం యోగదాయకంగానే వుంటుంది. స్థిరాస్తిని వృద్ధి చేసుకొనటానికి వీలు ఏర్పడుతుంది. ఈ సందర్భంలో మొదట కొన్ని చిన్న వ్యవహారాలు ఏర్పడి, తరువాత ఆ చిక్కులు తీరిపోతవి. పిల్లల ఆరోగ్యం విషయంలో చికాకు ఏర్పడుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూలత కలుగుతుంది. 25, 26 తేదీలలో డబ్బు రాబడి; శుభ కార్యాలకై ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147/11 డి. బాలాజీనగర్, మద్రాసు—14.

రూపవాణి

విదేశాలలో జాపనీస్ ఫిల్ముల ప్రదర్శనకు కృషి

"జపాన్‌లో తయారయ్యే చిత్రాలను విదేశాలలో ప్రదర్శించి జయదాయికి కృషి చేసే సందర్భంలో వాటికి సంబంధించిన యావత్తు సమాచారాన్ని అందజేయడంకోసం 'యూనిజపాన్ ఫిలిం' అనే సంస్థ ఏర్పాటు చెయ్యబడింది.

"తమ చిత్రాలను విదేశాలలో ప్రదర్శించ జేయాలనే అభిప్రాయం జాపనీస్ ఫిలిం నిర్మాతలకు తలవని తలంపుగా కలగలేదు. జాపనీస్ చిత్ర నిర్మాతలు చాలకాలంగా దీనికోసం కలలు కన్నారు. విశేషంగా కృషి చేశారు" అని జపాన్‌లోని పెద్ద ఫిలిం కంపెనీలో ఒకట్టైన టోహో డైరెక్టర్, "టోవాల్గా" సంస్థ ప్రెసిడెంట్ అయిన నగమసా కవాసిటా తెలుపుతున్నాడు.

శ్రీ కవాసిటా ఇంకా ఈవిధంగా తెలియజేస్తున్నాడు:—

"క్రిందటి సంవత్సరంలో జపాన్ 513 ఫీచర్ చిత్రాలను, చిన్న చిత్రాలను తయారుచేసింది. 32 వర్ణచిత్రాలను నిర్మించింది. వీటిలో ఒకటి వైడ్‌స్క్రీన్ చిత్రంకూడా వుంది.

"ఆ సంవత్సరం ఫీచర్ చిత్రాల నిడివిగల వర్ణచిత్రాలు 113 మార్కెట్‌లో ప్రవేశపెట్టబడితే చిత్రనిర్మాణం సంఖ్యలో అమెరికా తరవాత ద్వితీయ స్థానం జపాన్‌కే లభించగలదు. విదేశాలకు ఎక్కువగా చిత్రాలను పంపే అభిప్రాయంతో జాపనీస్ ఫిలిం స్టుడియోలు "వైడ్‌స్క్రీన్" చిత్రాలను విశేషంగా నిర్మించడానికి పూనుకోవచ్చు.

"నిర్మాతలు తయారుచేసే చిత్రాలన్నీ విదేశాలలో ప్రదర్శనకు యోగ్యం కాకపోయినప్పటికీ తగిన కృషిచేసి ప్రచారం యిస్తే కొన్ని చిత్రాలైనా విదేశాలలో తయారయ్యే ఉత్తమ చిత్రాలతో తులతూగి బహుమతులనుపొందవచ్చు.

1951 లో జపాన్ ఫిలిం పారిశ్రామికులు తమ చిత్రాలను విదేశాలలో జరిగే ఫిలిం ప్రదర్శనోత్సవాలకు పంపితే ఏమౌతుందో చూడాలనుకున్నారు. 'రషోమన్' చిత్రానికి వెనిస్ ఫిలిం ప్రదర్శనోత్సవంలో గ్రాండ్ ప్రిక్ బహుమతి రావడంతో జాపనీస్ ఫిలిం నిర్మాతలకు విదేశాలలో తమ చిత్రాలను ప్రదర్శింపజేయాలనే ఆవక్తి కలిగింది. పరస్పరంగా ఒకరి నొకరు అర్థం చేసుకోవడానికి చవన చిత్రాలను మించిన ఉత్తమ సాధనం లేదని మేధావులు కూడా అంగీకరించి వున్నారు.

"జాపనీస్ ప్రజలు దేశభక్తులు. వారికి తమ దేశంపట్ల అభిమానం మెండు. అయితే వెనుకతమ సంప్రదాయాలను, సంస్కృతిని విదేశీయులు గ్రహించలేరనే అభిప్రాయం జపాన్ ప్రజలలో వుండేది. ఇప్పుడు ఆ వైఖరి మారింది.

'రషోమన్' చిత్రమేగాక, మరికొన్ని చిత్రాలు కూడా ప్రజాదరణ పొంది, అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో బహుమతులు పొందడంతో, తమ చిత్రాలు ఇంకా ఎక్కువగా అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలలో బహుమతులు పొందగలవని, విదేశాలలో వ్యాపార సరళిలో ప్రదర్శించడానికి కూడా అవకాశాలు కలవని జపాన్‌లో ఫిలిం నిర్మాతలు విశ్వసించసాగారు.

"జపాన్‌లోని ఆరు పెద్దఫిలిం కంపెనీలు, యిగుమతిదారులు, దిగుమతిదారులు, డాక్యుమెంటరీ, వార్తా చిత్రాల నిర్మాతలు ఈ 'యూనిజపాన్ ఫిలిం' సమాచార సంస్థను బలపరచడానికి గట్టిగా సంకల్పించుకొన్నారు.

"ఈ సంస్థలో జపాన్ వాణిజ్య పరిశ్రమల సంఘం అధ్యక్షుడు వచిరో ఫిజియామా, వాషింగ్టన్‌లోని మాజీ జపాన్ రాయబారి సదావో ఇగుచి, నికాట్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కీయోసుకు హోరీ, నేను సభ్యులం."

"జపాన్‌లో తయారయ్యే చిత్రాలకు సంబంధించిన భోగట్టా ఎవరు కోరినా యివ్వడానికి ఈ సంస్థ సర్వథా సంసిద్ధమై వుంటుంది."

చిత్రజగతి

శ్రీ సుదర్శన్ ఫిలింమువారు శ్రీ ఎస్. టి. రామారావు, సి. హెచ్. నారాయణరావు, రమణ రామయ్య, శ్రీ ఎస్. వరలక్ష్మి, మాలతి మున్నగు వారితో "పార్వతీ గర్వభంగం" (గంగావతరణం) చిత్రం నిర్మిస్తున్నారు.

* * * *

చందమామవారి "దొంగల్లో దొర" చిత్రం పూర్తికావస్తున్నది.

* * * *

రాజశ్రీవారి కొత్త చిత్రం "కృష్ణరాయబారం" షూటింగ్ వీనస్ స్టుడియోలో శ్రీ వేదాంతం రాఘవయ్యగారి దర్శకత్వాన వచ్చే వారంలో ప్రారంభమౌతుంది.

* * * *

రాజ్యం పిక్చర్స్‌వారి 'కృష్ణలీలలు' చిత్రం తయారవుతూ వుంది. ఈ చిత్రానికి శ్రీ సి. పుల్లయ్యగారు దర్శకులు.

మద్రాస్‌లో ట్యూబ్ ప్రోడక్ట్స్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంనాడు మైసూర్ గవర్నర్ మహారాజా శ్రీ జయచామరాజవడియార్ ప్రసంగిస్తున్నప్పటి ఫొటో. సర్ ఏ. రామస్వామి మొదలియార్, శ్రీ ఏ. ఎమ్. ఎమ్. మురుగప్పచెట్టియార్, శ్రీ జి ఆర్. మెర్డొనాల్డ్‌గార్లను కూడా చిత్రంలో చూడవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌కు గ్రంథాలయ చట్టం

కొలకలూరు సభ విజ్ఞప్తి

తెనాలి, జూన్ 18—గుంటూరుజిల్లా గ్రంథాలయ మహాసభ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను కొలకలూరు గ్రామంలో 14 వ తేదీ సాయంకాలం సమావేశ మైనపుడు శ్రీ వి. వెంకట్రామయ్య (బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఈమని) గారు, యూనీలక్ష్మి (సోషల్ ఎడ్యుకేషను ఆర్గనైజరు(గార్లు జాతీయ వికాస కేంద్రములో జరుగుచున్న వివిధ శాఖలనుగూర్చి ప్రజలు వాటి అభివృద్ధికై తోడ్పడవలసిన తీరుసుగూర్చి చెప్పారు.

ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, నేతి వెంకటావధాని, నండూరి సుబ్బారావు, మాధవపెద్ది వెంకట్రామయ్యగార్ల వృతిని సభలో సంతాపం ప్రకటించారు.

ఆంధ్రప్రభుత్వాన్ని ప్రస్తుతమున్న మద్రాస్, హైదరాబాద్ గ్రంథాలయ చట్టాలను సమీకరించి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టం చేయవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

గుంటూరులో రీజియల్ లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వం చేసిన తీర్మానానికి పూర్వం ప్రకటించి, వెంటనే దానిని ప్రారంభించవలసిందిగా కోరారు.

ఇండియన్ సొసైటీస్ చట్టం క్రింద రు 50—లు చెల్లించి ప్రతి గ్రంథాలయం రిజిస్టర్ కావలెనని నిబంధనను తొలగించి రు 5 లు ఫీజుతో గ్రంథాలయం రిజిస్టర్ చేయుటకు వీలుగా పుత్తర్వులు చేయవలెనని కోరారు.

గ్రంథాలయాలకు గ్రాంటులు యివ్వనందుకు విచారం ప్రకటించారు. వచ్చే సంవత్సరానికైనా తప్పక యిప్పించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా లైబ్రరీ అధారిటిని వెంటనే ఏర్పాటు చేయాలనీ, లైబ్రేరియన్‌లను రెండు గ్రేడ్లుగా విభజించి ప్రభుత్వం ప్రకటించిన స్కేల